శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

మియాపూర్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్



మియాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరమని, సీసీకెమెరాల నిఘా వ్యవస్థతో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషిచేస్తున్నామని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మరిన్ని విషయాలు పంచుకున్నారు.

నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అనుమానాస్పద వ్యక్తులు, దొంగతనాలు జరిగే ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశాం. మియాపూర్ పీఎస్ పరిధిలో చాలా ప్రాంతాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నాం.

పండుగలు, ఉత్సవాలప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆయా మతాల సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు జరుపుకునేలా మియాపూర్ ప్రాంతంలోని అన్ని మతాల సంఘాల సభ్యులు, కాలనీ అసోసియేషన్‌లు, శాంతి కమిటీలను సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. మతసామర్యానికి ప్రతీకకగా ఆయా పండుగలు జరిగేటప్పుడు కట్టుదిట్టమైన భద్రత నడుమ వేడుకలు జరుపుకునేలా పహారా కాస్తున్నాం. వారికి అవగాహన కల్పించి సోదర భావంతో పండుగలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

దీపావళి పండుగకు ఏర్పాటు చేసే దుకాణాల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

దీపావళి పండుగ సందర్భంగా దుకాణాలు ఏర్పాటుచేసే వారు అగ్నిమాపక, ఎలక్ట్రికల్ అధికారుల అనుమతులు, ట్రాఫిక్ సమస్యకు అంతరాయం లేకుండా షాపులను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకున్నాం. వివాదాస్పద భూముల్లో దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకున్నాం. బాణసంచా కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నాం.

మియాపూర్ ప్రాంతంలో పటిష్టబందోబస్తుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మియాపూర్‌లోని అన్ని బస్తీలు, కాలనీలను సమన్వయం చేసుకుంటూ జనాభా ప్రాతిపదికన దూరాన్ని బట్టి సెక్టార్లుగా విభజించి నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పెట్రోలింగ్, పోలీస్ పహారా ఉండేలా చూస్తున్నాం.

సమయపాలన పాటించని బార్‌లు, మందుబాబులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

రోడ్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో మద్యం సేవించకుండా పెట్రోలింగ్ చేస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో గట్టినిఘా ఏర్పాటు చేసి అర్ధరాత్రి దాటిన తర్వాత మందుబాబులు సంచరించకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

సా..గుతున్న భెల్ ఫ్లైఓవర్ పనులు

● ట్రాఫిక్‌జాంలతో ప్రజల ఇబ్బందులు



బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్

మియాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే ప్రధానరహదారులపై జరుగుతున్న అభివృద్ధి పనుల జాప్యం కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడటంతో నిత్యం వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ప్రణాళికబద్ధంగా వేగవంతంగా జరగాల్సిన పనులు అనేక సాంకేతిక కారణాలు, వాతావరణ పరిస్థితులతో పాటు కాంట్రాక్టర్ల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో నిత్యం ఆయా రహదారుల్లో రాకపోకలు సాగించే వారు ఐదు నుంచి పదినిమిషాల ప్రయాణానికి గంటల తరబడి రోడ్లపై గడపాల్సి వస్తుంది. ప్రధానంగా చందానగర్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనుల జాప్యం ఏడాది కాలంగా సాగుతునే ఉంది. ఇక్కడ ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చు. సర్వీస్‌రోడ్లను ముందుగా పూర్తిచేసి, కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ధ్వంసమైన రహదారులను మరమ్మతులు చేసిన తర్వాతే ఇక్కడ ఫ్లైఓవర్ పనులు చేయాల్సి ఉంది. కానీ ఇక్కడ ముందు ఫ్లైఓవర్ పనులు చేపట్టడంతో మట్టికుప్పలు, గుంతల రోడ్లతో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య జటిలమౌతుంది. నల్లగండ్ల, పటాన్‌చెరు, చందానగర్, కూకట్‌పల్లికి వెళ్లే వాహనాలు బీహెచ్‌ఈఎల్ చౌరస్తాను దాటడానికి ఐదు నుంచి పది నిమిషాలు మాత్రమే పడుతుంది. కానీ 30 నిమిషాలకు పైగా పడుతోంది. ఫ్లైఓవర్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీనిమూలంగా నిత్యం ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

కిలోమీటరు పైగా సమస్యతో వాహనాలు బారులు తీరుతున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఇక్కడ పనులు చేస్తుండడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో ఘనంగా గార్బీ షరీఫ్



ఎన్టీఆర్ నగర్‌లో గార్బీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన గార్బీషరీఫ్ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫజల్, షాహీద్, రెహ్మాన్, గాఫర్, సోహిల్, హకీమ్, అబ్దుల్, సమీర్, యాస్మిన్, మహముదా తదితరులు పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ ఎన్టీఆర్‌నగర్, కేటీఆర్ కాలనీలో మైనార్టీ సోదరులు నిర్వహించిన గార్బీ ఉత్సవాల్లో నాయకులు జిల్లా గణేష్ నేత, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్‌నేత ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



బీటీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగరలో జరుగుతున్న బీటీ రోడ్డు పనులను ఏఈ శ్రావణితో కలిసి కార్పొరేటర్ రోజాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానందనగర్‌లో ఇంకా కొన్ని సీసీ రోడ్లు మంజూరై ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పనులు చేయిస్తామని, సీవరేజీ లైన్లు వేయాల్సి ఉందన్నారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.



వైద్య శిబిరంలో శ్రీకృష్ణయూత్ సభ్యులతో జగదీశ్వర్‌గౌడ్

శ్రీకృష్ణయూత్ ఉచిత వైద్యశిబిరం

రాయదుర్గం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో అపోలో హాస్పటల్ సహకారంతో గచ్చిబౌలి డివిజన్‌లోని గౌలిదొడ్డిలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్యశిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతున్నారని, అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలంటి వారికి శ్రీకృష్ణాయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యసేవలు అందించడం చాలా గొప్ప విషయమన్నారు. మద్యపానానికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సురేందర్, అనీల్, రోహిత్‌గౌడ్, విజయభాస్కరరెడ్డి, అభిషేక్‌గౌడ్, ఆదిత్యముదిరాజ్, హనుమంతు, సతీష్‌చారి తదతరులు పాల్గొన్నారు.



కళాకారుల నృత్యప్రదర్శన

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మాదాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శిల్పారామంలోని హంపీథియేటర్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బెంగళూరు భరతనాట్య కళాకారిని భూమికగౌడ ఆనంద నర్తన, గణపతిమ్, శృంగారలహరి, కీర్తన, అష్టపది, తిల్లాన అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను అలరించారు. అనంతరం సుజాతమూర్తి శిష్యబృందం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన అందరి మదిని దోచుకుంది.

వృద్ధుడి మృతదేహం సాధీనం

కవాడిగూడ: గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని గాంధీనగర్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. 65 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మెట్రోస్టేషన్ వద్ద చనిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని వృద్ధుడి మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించినట్లు గాంధీనగర్ సీఐ రాజు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 87126 60140లో లేదా గాంధీనగర్ పీఎస్‌లో సంప్రదించాలని కోరారు.

‘భవన’ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ



భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు ఆదివారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఈ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల జీవన విధానాన్ని మెరుగు పరిచేందుకు పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, కమిటీ సభ్యులు వికాస్, మాధవ్, రమేష్, ఆనంద్, సోంబాబు, చిన్న, రాంబాబు పాల్గొన్నారు.

మూడేళ్ల పాపను కిడ్నాప్ చేసిన యువకుడు

● అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు

వుదీన, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల పాపను కిడ్నాప్ చేసిన యువకుడిని బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు. అల్ జుబేల్‌కాలనీకి చెందిన సాజిదాబేగం కుమార్తె ఫాతిమా(3) ఆదివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన సొహైల్(25) తీసుకెళ్లిపోయాడు. పాప కనిపించకపోవడంతో తల్లి, కుటుంబ సభ్యులు పరిసరాల్లో వెతికారు. ఈ క్రమంలో కొద్దిదూరంలో సొహైల్ పాపను తీసుకుని వెళ్తున్నాడు. అతడి చేతి నుంచి పాపను తీసుకున్నారు. సమాచారమందుకున్న బండ్లగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా యువకుడు మాత్రం పాపను వాళ్ల కుటుంబసభ్యులకు అప్పగించడానికి వారి ఇంటికి తీసుకెళ్తున్నానని, కిడ్నాప్ కాదని చెబుతున్నాడు. పాప కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీకెమెరాలను పరిశీలించిన అనంతరం ఆ యువకుడు కావాలనే పాపను కిడ్నాప్ చేశాడా? లేక కుటుంబసభ్యులకు అప్పగించడానికి తీసుకెళ్తున్నాడా? అతడి ఉద్దేశం ఏమై ఉంటుంది అనేది నిర్ధారణ అవుతుందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఘనంగా శ్రీనివాసునికి చక్రస్నానం



కోనేరులో చక్రస్నానం

చందానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నిత్య హోమం, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి చక్రస్నానం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమయంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులు గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాత్రి పురవీధుల్లో స్వామివారికి పల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర కాలనీల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఏపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం పలుప్రాంతాల్లో విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు ఏపీహెచ్‌బీ కాలనీ, జయబేరిఎన్‌క్లేవ్, బొటానికల్ గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

అయ్యప్ప ఆలయంలో స్వామివారి మాలధారణ



అయ్యప్ప మాలను స్వీకరిస్తున్న భక్తులు

చందానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): చందానగర్‌లోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం స్వామివారి మాలధారణ కార్యక్రమం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల నుంచి మాలధరణ కోసం తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయం అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ప్రసాదు గురుస్వామి, ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా భూసేకరణ చేయనీయం



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

పటాన్‌చెరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఓవైపు అసైన్డ్ భూములపై రైతులకు శాశ్వత హక్కులు కల్పిస్తామని చెబుతూ మరోవైపు బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల అసైన్డ్ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 120, 121, 125లో వందలాది మంది దళితులు, బీసీలకు దశాబ్దాల క్రితం అసైన్డ్ పట్టాలు ఇచ్చి ప్రస్తుతం బలవంతంగా లాక్కునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామంలో రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం రైతుల ఆందోళనకు సీపీఎం నాయకులు మద్దతు పలికారు. 2013 భూసేకరణ చట్టంపై గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పెద్దకంజర్ల అసైన్డ్ పేదలకు న్యాయం చేసేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. రైతులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా దౌర్జన్యంగా భూములను లాక్కునేందుకు అధికారులు ప్రయతిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.

ఓబీసీ ఉద్యోగులకు అన్నిరంగాల్లోనూ అన్యాయం

● మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఓబీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, జాతీయస్థాయిలో బలమైన ఉద్యమం చేపట్టి కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆలిండియా బీఎస్ఎన్ఎల్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జాతీయ ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ భద్రత కల్పించాలని, క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రస్తుత 47 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు 2 వేల కోట్లు మాత్రమే కేటాయించి అన్యాయం చేశారని, ఈ బడ్జెట్‌ను 2 లక్షల కోట్ల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలలోని ఓబీసీ ఉద్యోగుల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ సర్కిల్ ప్రెసిడెంట్ కె.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.శివకుమార్, నాయకులు ధర్మరాజ్, విజయ్‌కుమార్, శివకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్.. సమయపాలన తూచ్!

● అరగంట జర్నీకి గంటన్నర పైగా ఆలస్యం

● అనౌన్స్‌మెంట్లు లేవు.. వస్తుందో, రాదో తెలియదు

● రైళ్ల కోసం ప్రయాణికుల పడిగాపులు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఎంఎంటీఎస్) రైళ్లు ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. తాము ప్రయాణించాల్సిన అరగంట జర్నీకి గంటన్నరకు పైగా ఆలస్యమవుతోందని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిరోజూ జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 8.30గంటలకు బయల్దేరే ఎంఎంటీఎస్ రైలు.. నేచర్‌క్యూర్ ఆస్పత్రి రైల్వేస్టేషన్‌కు 9గంటలకు చేరుకోవాల్సి ఉండగా, 10.30నుంచి 11గంటల మధ్య చేరుకుంటోందని చెబుతున్నారు. దీంతో నేచర్‌క్యూర్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు కార్యాలయాలకు ఆలస్యమవుతోందని వాపోతున్నారు. జామై ఉస్మానియా నుంచి ఉదయం 9.30గంటల ఎంఎంటీఎస్ తర్వాత, సాయంత్రం 5గంటలవరకు మధ్యలో నేచర్‌క్యూర్ ఆస్పత్రి వైపు ఒక్క సర్వీసు కూడా లేకపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని ఆస్పత్రిలో పనిచేసే ఉద్యోగి చంద్రశేఖర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు తిరుగు ప్రయాణంలోనూ రాత్రి 7.10గంటలకు వచ్చే ఎంఎంటీఎస్ తర్వాత మళ్లీ రైలెక్కాలంటే 2గంటల పాటు (9.10వరకు) స్టేషన్లోనే వేచి ఉండాల్సి వస్తుందంటున్నారు. రాత్రి 7.40గంటలకు ఉండే సర్వీసును రైల్వే ఉన్నతాధికారులు తరచుగా రద్దు చేస్తుండడంతో ఇక్కట్లు తప్పడం లేదంటున్నారు.

ఫలక్‌నుమా-లింగంపల్లి మార్గంలోని బేగంపేట్ రైల్వేస్టేషన్‌లో మినహా మిగిలిన రైల్వేస్టేషన్లలో అనౌన్స్‌మెంట్ వ్యవస్థలు పనిచేయడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీంతో పలు స్టేషన్లలో ఎంఎంటీఎస్ రైలు కోసం వేచిఉన్న ప్రయాణికులకు ఆ రైలు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో ఎంఎంటీఎస్ రైళ్లను అధికారులు రద్దు చేసిన విషయం తెలియక ఆయా స్టేషన్లలోనే గంటలకొద్దీ వేచి ఉంటున్నారని ప్రయాణికుల సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. ఎంఎంటీఎస్ రైళ్ల సమయపాలనను స్వయంగా పర్యవేక్షిస్తానని సాక్షాత్తు దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించినా, పలు ఎంఎంటీఎస్ సర్వీసులు ఇంకా నత్తనడక నడుస్తుండడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం వేళల్లో కూడా ఎంఎంటీఎస్ సర్వీసులను నడపాలని, అన్ని ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్లలో అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో గుండెపోటుతో ఇద్దరి మృతి

వేర్వేరు ప్రాంతాల్లో గుండెపోటుతో ఇద్దరు మృతిచెందారు. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోడ్రైవర్, జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలు మరణించారు.

కవాడిగూడ: గుండెపోటుతో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లిలో నివాసం ఉండే కె కిరణ్‌కుమార్(34) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. అతడికి భార్య కె రజిత, ఒక కుమార్తె ఉన్నారు. గత సంవత్సరంలో కిరణ్‌కుమార్ కాలును తొలగించారు. అప్పటినుంచి డిప్రెషన్‌లోకి వెళ్లి మద్యానికి అలవాటు పడ్డాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం గాంధీనగర్ పీఎస్ పరిధిలోని జీరా ప్రాంతంలో పడిపోయి ఉన్నాడు. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అతడిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. కిరణ్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు, అనంతరం ఆయన కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

జవహర్‌నగర్‌లో పారిశుధ్య కార్మికురాలు..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలు గుండెపోటుతో మృతి చెందడం బాధకరమని మేయర్ శాంతి కోటేశ్‌గౌడ్, డిప్యూటీమేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కార్మికురాలు సుగుణమ్మ(58)కు శనివారం గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆమె మృతిచెందారు. మేయర్ రూ.10వేలు, డిప్యూటీ మేయర్ రూ.5వేల సాయం అందించారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.

విమానాల్లో నిబంధనలను సడలించడంపై అయ్యప్పల హర్షం

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఇరుముడితో శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం పౌరవిమానయానశాఖ నిబంధనలను సడలించడంపై అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ స్కానింగ్ అనంతరం పవిత్రమైన ఇరుముడితో అయ్యప్ప భక్తులు నేరుగా విమాన క్యాబిలోనే ప్రయాణించవచ్చునని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. అయ్యప్ప భక్తులు ఇరుముడితో విమానంలో ప్రయాణించడం ద్వారా అలసట తగ్గి సమయం వృథా కాకుండా ఉంటుందని వారు అంటున్నారు. ఈ విమాన సర్వీసులను మరింత పెంచితే బాగుంటుందని భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

అల్పాహార వసతి కల్పించాలి



విమానం, రైలు, రోడ్డు మార్గంలో శబరి కొండకు వెళ్లే అయ్యప్పభక్తులకు ముఖ్యంగా కావలసింది భోజనం నీటి వసతి. మాలధారణ చేసిన అయ్యప్పలు దేశంలోని రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి అయ్యప్ప దర్శనం కోసం వస్తుంటారు. వీరికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విమానాశ్రయం నుంచి పంబ, ఎర్మేరీ మీదుగా స్వామి వారి దర్శనం సాఫీగా జరిగేలా అల్పాహారం, తాగునీటి వసతి, భిక్ష అందించేందుకు కల్పించడానికి కేరళ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- ఎలిజాల యాదగిరి, గురుస్వామి

విమాన సర్వీసులు పెంచాలి



శంషాబాద్ విమానాశ్రయం నుంచి కొచ్చిన్, త్రివేండ్రం వరకు ప్రస్తుతం విమాన సర్వీసులు నడుస్తున్నప్పటికీ అందరికి అందుబాటులో ఉండడం లేదు. సీజన్‌లో అందరికీ అందుబాటులో ఉండే విధంగా విమాన సర్వీసులు పెంచితే అయ్యప్ప భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.

- శ్రీకాంత్, అయ్యప్ప భక్తుడు, ఆల్విన్ కాలనీ

నిబంధనలు సడలించడం శుభసూచకం



విమానయాన సంస్థ అయ్యప్ప భక్తులకు నిబంధనలు సడలించడం శుభసూచకం. అయ్యప్పదర్శనం కోసం వెళ్తున్న భక్తులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక చొరవ తీసుకుని విమానాల్లో ఇరుముడి భక్తులకు సడలింపు ఇవ్వడం సంతోషం.

సుబ్బారావు, ఆల్విన్ కాలనీ

శబరిమలలో తెలంగాణ భవన్‌ను ఏర్పాటు చేయాలి



తెలంగాణ రాష్ట్రం నుంచి లేదా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి శబరి కొండకు వెళ్లే భక్తుల కోసం శబరిమలలో తెలంగాణ భవన్ ఏర్పాటు చేయాలి. ఆ దిశగా రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. తెలుగు రాష్ట్రాల భక్తులు సేద తీరేందుకు శబరిమలలో సత్రాలు నిర్మించి వసతులు కల్పిస్తే బాగుంటుంది.

27కేపిపి114లో... - ఎడ్లసత్యనారాయణ, ఫిరోజ్‌గూడ, బాలానగర్



భరత్‌నగర్ నుంచి బాలానగర్ వెళ్లే దారిలో ఇండస్ట్రియల్ గేటు పక్కన ఖాళీ స్థలంలో డంప్ చేసిన భవన నిర్మాణ వ్యర్థాలు



బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి దీనదయాల్‌నగర్ వెళ్లే రహదారిలో రోడ్డు పక్కన డంప్ చేసిన భవన నిర్మాణ వ్యర్థాలు

రోడ్లపైనే భవన నిర్మాణ వ్యర్థాలు

- బాలానగర్, భరత్‌నగర్, దీనదయాల్ నగర్ సనత్‌నగర్ రహదారుల్లో వ్యర్థాల పారబోత
- రోడ్లపై గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న చెత్త
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షించని అధికారులు, సిబ్బంది
- చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు



దీనదయాల్‌నగర్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన డంప్ చేసిన వ్యర్థాలు

బాలానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ రోడ్లు డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. కొంతమంది భవన నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి రోడ్లపై పారబోస్తున్నారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి భరత్‌నగర్ వెళ్లే దారిలోని దీనదయాల్‌నగర్, సనత్‌నగర్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని రోడ్లన్నీ డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. క్షేత్రస్థాయిలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిళ్లు ఇష్టానుసారంగా భవన నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి బాలానగర్ రోడ్లపక్కన పారబోసి వెళ్తున్నారని స్థానికులు వాపోతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని నూతనంగా ఇళ్ల నిర్మాణం చేపట్టిన భవన యజమానులు గుట్టుచప్పుడు కాకుండా భవన నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి బాలానగర్ పరిధిలోని రోడ్లపై పారబోస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. నిబంధలన ప్రకారం నిర్మాణ వ్యర్థాలను జనావాసాలకు దూరంగా తరలించాల్సి ఉంది. అయితే కొందరు భవన నిర్మాణదారులు ఇష్టానుసారంగా అర్ధరాత్రుళ్లు రోడ్లపై వ్యర్థాలను పారబోస్తున్నారు. వ్యర్థాలు డంప్ చేస్తుండడంతో ఇక్కడి రోడ్లపై గుట్టలుగా వ్యర్థాలు పేరుకు పోతున్నాయి. అధికారులు స్పందించి రోడ్ల పక్కన నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజల బాగోగులు పట్టించుకోని ప్రభుత్వం: మాధవరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులు పట్టించుకోవడం లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్నా ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బాలానగర్ డివిజన్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముందే అన్నిరంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సమస్యలను, అభివృద్ధి పనులు, వాటి నిర్వహణకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైనదని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శాఖయ్య, జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఖాజ, మందడి సుధాకర్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

పండుగలను స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలి

ఫతేనగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ పండుగలను స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఆదివారం ఫతేనగర్ డివిజన్ శాస్త్రీనగర్‌లో నిర్వహించిన హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్షా ఉర్సు వేడుకల్లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, ముస్లీం, మసీద్ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరీఫ్, ఆసీఫ్ అఫ్జల్ జావేద్, ఖాజ, మహబూబ్ పాల్గొన్నారు.

'హైదరాబాద్ రూపురేఖలను మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే'

హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రూపురేఖలను మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం, నాచారంలోని ఎస్టీపీ ప్లాంట్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగినదని, అందులో భాగంగానే మురుగునీటి శుద్ధిప్లాంట్లను నగరంలో ఎక్కడిక్కడ ఏర్పాటు చేశామన్నారు. అవి ఇప్పుడు పూర్తయి అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టును ఖండిస్తున్నాం: ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ తప్పుడు పెట్టి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమర్ది రాజ్ పాకాల తన నివాసంలో తల్లి, తన పిల్లలతో కలిసి చేసుకున్న పార్టీని... రేవ్‌పార్టీ అంటూ ఫామ్‌హౌస్‌లో జరిగిందంటూ మీడియాకు తప్పుడు సమాచారం ఇచ్చి కుటుంబసభ్యులను అవమానకరంగా చిత్రీకరించేలా కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. 'హైడ్రా'తోపాటు మూసీనదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రదిష్ట మూటగట్టుకోవడంతో.. దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి అక్రమంగా కేసులు నమోదు చేస్తూ దుష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహంవ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి, మూసాపేట కార్యాలయాల్లో నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం, కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుంది. రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమనిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధిదీపాలు ఇతరత్రా సమస్యలపై ప్రజలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.



అల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదులో ఓబీసీ మోర్చా పులిగొల్ల శ్రీనివాస్ తదితరులు

'అల్లాపూర్'లో బీజేపీ సభ్యత్వ నమోదు

అల్లాపూర్, అక్టోబరు 27, (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా నేత పులగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శ్రీవివేకానందనగర్‌లో, స్వామి వివేకానంద్ కూడలిలో ఓబీసీ నేత సుదర్శన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రంలో ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సభ్యత్వాలు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, అంకిత్ సింగ్, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, వసంత, రఘు, వాసంతి, చింటు, గోపీ, సుదర్శన్ ముదిరాజ్, వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లిలో ..

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పప్పుపటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ రాజముత్తుల ఆధ్వర్యంలో దుబైగేటు ప్రాంతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా ప్రాంతాల్లోని షాపుల వద్దకు వెళ్లి దుకాణ యజమానులకు సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మనోజ్‌యాదవ్, రాజీవ్, బీజేవైఎం నాయకులు చింటూ, నిఖిల్ పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆదివారం మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరై ప్రారంభించారు. దేశంలో సుపరిపాలన, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న భారతీయ జనతాపార్టీలో సభ్యత్వం తీసుకునేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

మెగా కాంపిటీషన్‌లో సత్తా చాటిన ఏహెచ్‌పీఎస్ విద్యార్థులు



విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

అమీర్‌పేట, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి విలేజ్ రామయ్య నగర్‌లోని ఏహెచ్‌పీఎస్ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. గత నెల 30న న్యూఢిల్లీలో మెగా కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఏహెచ్‌పీఎస్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో రామయ్యనగర్‌లోని ఏహెచ్‌పీఎస్ పాఠశాల విద్యార్థులు బహుమతులను గెలుచుకున్నారు.

నగరానికి వచ్చిన విజేతలైన విద్యార్థులను పాఠశాల డైరక్టర్ మురళీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఆలూరి లక్ష్మి అభినందించారు. మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లోని కృషి, పట్టుదల, సృజనాత్మకతకు వారు గెలిచిన బహుమతులు నిదర్శనమన్నారు.

కేపీహెచ్‌బీలో బంద్ ప్రశాంతం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహంపై దాడిని ఖండిస్తూ హిందూ సంఘాలు ఆదివారం కేపీహెచ్‌బీ బంద్‌కు పిలుపునిచ్చాయి. వందలాది మంది హిందువులు ప్లకార్డుల పట్టుకుని బైక్‌లపై ర్యాలీ నిర్వహిలచారు. 'హిందువులం అంతా ఐకమత్యంగా ఉందాం, వెయ్యి సంవత్సరాల నుంచి భరించాం.. ఇక ఉపేక్షించం అంటూ నినాదాలు చేశారు.

దుకాణాలు బంద్ చేయాలంటూ అన్నీ రోడ్లలో తిరిగారు. దీంతో రోడ్డు నంబర్-2, రోడ్డు నంబర్-3, సర్వీసు రోడ్లలో దుకాణాలు మూసివేత సమయంలో ఇతర మతస్తులు అభ్యంతరం చెప్పడంతో స్వల్ప వివాదాలు చోటుచేసుకున్నాయి. వ్యాపార, వాణిజ్య, మద్యం దుకాణాలు వేటికి మినహాయింపు లేదని అన్నింటిని బంద్ చేయించారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ సహకరించారు.



జేఎన్‌టీయూ రోడ్డులో మద్యం దుకాణం మూసి వేయించి నినాదాలు చేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు.

ఇరుముడి పూజల్లో కార్పొరేటర్ సతీష్‌గౌడ్



కాలినడకన శబరిగిరికి బయలు దేరిన అయ్యప్పభక్తులు విజయవంతంగా తిరిగి రావాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. అయ్యప్ప భక్తుడు ఉప్పల శ్రీనివాస్ ఆదివారం బషీర్‌బాగ్ కనకదుర్గా మాత దేవి ఆలయంలో నిర్వహించిన ఇరుముడి పూజల్లో కార్పొరేటర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

-ఫతేనగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి)

దర్గాలో కార్పొరేటర్ రవీందర్ ప్రార్థనలు



ఫతేనగర్ ఫ్లైఓవర్ కింద ఉన్న ఉర్సు ఏ షరీఫ్ హజరత్ సయ్యద్ అహ్మద్ కబీర్ పాష రహ్మతుల్లా దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. నిర్వాహకులు మహ్మద్ ఆరీఫ్, మెయినొద్దీన్ ఖాద్రీ షరీఫ్ తదితరులు కార్పొరేటర్‌ను పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, యం.డి. ఖాజ, సయ్యద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

- ఫతేనగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి)

బండి రమేష్‌ను కలిసిన భగత్‌సింగ్‌నగర్ వాసులు



భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లో డ్రైనేజీ, రోడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణం, అక్రమ నిర్మాణాల గురించి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. సొసైటీ అధ్యక్షులు నరహరి, డైరెక్టర్ గూడూరు సాంబశివరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిరిపురపు మధు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కేజీ కూరగాయాలు ధరలు ఇలా ఉన్నాయి. టమాట రూ.35, వంకాయ రూ.45, బెండకాయ రూ.70, పచ్చిమిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.60, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.55, క్యాబేజీ రూ.23, బీన్స్ రూ.115, క్యారెట్ రూ.53, గోబిపువ్వు రూ.28, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.105, గోరు చిక్కుడు రూ.55, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.75, ఆలుగడ్డ రూ.37, కీర రూ.31, దోసకాయ రూ.40, కంద రూ.65, ఉల్లిగడ్డలు రూ.50, సొరకాయ రూ.25(ఒక్కటి), పొట్లకాయ రూ.18(ఒక్కటి), ఉల్లిపొరక రూ.55(కట్ట), మామిడి కాయ రూ.15-20(ఒక్కటి), అరటికాయ రూ.8-9 (ఒక్కటి), చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగకాయలు రూ.8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరికాయలు రూ.100, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.40, పల్లికాయ రూ.65, లోబా రూ.35, కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఆరు గ్యారెంటీలను మరచిన కాంగ్రెస్

- సీపీఐ కూకట్‌పల్లి కార్యదర్శి జి. కృష్ణ

హైదర్‌నగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మరిచిపోయిందని సీపీఐ కూకట్‌పల్లి కార్యదర్శి జి. కృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి మండల పరిధిలోని శ్రీశీనగర్‌లో సీపీఐ కార్యాలయంలో సీపీఐ కార్యదర్శి మనోచారి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ మాట్లాడుతూ ఆరుగ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చి అనంతరం వాటిని మరిచిపోయిందని విమర్శించారు. త్వరలో జరిగే సీపీఐ ప్రజా సంఘాలమహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కె.కృష్ణచారి, రాజు గౌడ్, దావీద్, నారాయణ, చంద్రమ్మ, ఉమారాణి, లక్ష్మి పాల్గొన్నారు.



మంత్రి పొంగులేటిని కలిసిన సతీష్‌రెడ్డి

మూసీ అభివృద్ధి కోసం విదేశీ పర్యటన ముగించుకొని నగరానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి కలిశారు.

- కేపీహెచ్‌బీకాలనీ (ఆంధ్రజ్యోతి)



ఓల్డుబోయినపల్లికి చెందిన ఫేమ్ డాన్సర్, 74ఏళ్ల వయోవృద్ధుడు విజయ్‌కుమార్ ఆదివారం దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ సాధికరత శాఖ డైరెక్టర్ శైలజను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ్‌కుమార్‌ను డైరెక్టర్ శైలజ అభినందించారు.

ఓల్డుబోయినపల్లి, (ఆంధ్రజ్యోతి)



విజ్ఞాన్ జట్టు

ఎస్‌ఎఫ్‌ఏ కబడ్డీ విజేత విజ్ఞాన్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) క్రీడా పోటీల్లో బాలుర కబడ్డీలో విజ్ఞాన్స్ ట్రీస్కూల్ జట్టు విజేతగా నిలిచింది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో బాలుర అండర్-14 ఫైనల్లో రెయిన్‌బో స్కూల్ (చింతల్)పై విజ్ఞాన్స్ ట్రీస్కూల్ జట్టు(నిజాంపేట) గెలిచింది. బాలికల అండర్-14 కబడ్డీ ఫైనల్లో కేంద్రీయ విద్యాలయ (గచ్చిబౌలి) జట్టు స్వర్ణం దక్కించుకుంది. అండర్-16 బాలికల వాలీబాల్ టైటిల్‌ను శేరిలింగంపల్లి కార్నర్ స్టోన్ స్కూల్ గెలుచుకుంది. ఖాజాగూడలోని డీపీఎస్ జట్టు ఫుట్‌బాల్ చాంపియన్‌గా నిలిచింది. ఎస్ఎఫ్ఏ పోటీలు మరో రెండ్రోజుల పాటు జరనున్నాయి

మూడేళ్ల చిన్నారి కిడ్నాప్?

- యువకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు

మదీన, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసిన యువకుడిని బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే...అల్‌జుబేల్ కాలనీకి చెందిన సాజిదాబేగం కుమార్తె ఫాతిమా(3) ఆదివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుంది. కొద్దిసేపటి తర్వాత పాప కనిపించకపోవడంతో తల్లి, కుటుంబసభ్యులు పరిసరాల్లో వెతుకుతుండగా, కొద్దిదూరంలో ఆదే ప్రాంతానికి చెందిన సొహైల్(25) పాపను తీసుకుని నడుచుకుంటూ వెళ్తూ కనిపించాడు. అతడి నుంచి పాపను తీసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి సోహెల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా యువకుడు మాత్రం పాపను వాళ్ల కుటుంబసభ్యులకు అప్పగించడానికి ఇంటికి తీసుకెళ్తున్నానని, కిడ్నాప్ చేయలేదని చెబుతున్నాడు. పాప కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించిన అనంతరం ఆ యువకుడు కావాలనే పాపను కిడ్నాప్ చేశాడా? అనే కోణంలో విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు.

దంత వైద్య శిబిరానికి స్పందన

అల్లాపూర్, అక్టోబరు 27, (ఆంధ్రజ్యోతి): ఉచిత దంత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. సీనియర్ సిటిజన్స్ ఫోరం, వివేక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్‌లోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో ఉచిత దంతవైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వృద్ధులు, గృహిణులు, చిన్నపిల్లలకు వైద్యులు దంత పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు కందనూరు సూరిబాబు, విఠలయ్య, బాబా, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, జ్ఞానేశ్వర్, యోగిరాజ్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

సాయినాగేంద్ర ఆలయంలో
ధన్వంతరీస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్, సాయినగర్ సాయినాగేంద్ర ఆలయంలో ఆదివారం శ్రీధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు మొదలయ్యాయి. ఆలయ వ్యవస్థాపకుడు అంబటిప్రసాదరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ అంబటి సునీల్‌కుమార్‌గుప్తా, జనరల్ సెక్రెటరీ వి. వెంకటేశ్వర్లు, కోశాధికారి కే. యుగంధర్ పూజలను ప్రారంభించారు. సోమవారం ఉదయం 8 గంటలకు అభిషేకం, ధన్వంతరి హోమం గోపూజ అనంతరం ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని ఆలయ కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్ గుప్తా తెలిపారు

ప్రజావసరాలకు తగ్గట్టుగా నిధులు

● దుండిగల్ కమిషనర్ కె.సత్యనారాయణ



నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజావసరాలకు తగ్గట్టుగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని దుండిగల్ కమిషనర్ కె.సత్యనారాయణ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

● అనుమతులకు మించి నిర్మాణాల విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టారు?

మున్సిపాలిటీలో గత సంవత్సర కాలం క్రితం వరకు అనుమతులు లేని, అనుమతులకు మించి నిర్మాణాలు జరిగిన విషయం తెలిసిందే. వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా టౌన్ ప్లానింగ్ సహకారంతో ఆ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత పాత గ్రామ పంచాయితీ అనుమతులతో నిర్మిస్తున్న కొన్ని భవనాలను స్లాబ్‌లతో సహా కూల్చివేశామని అన్నారు. అక్రమషెడ్ల నిర్మాణంపై కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ముఖాముఖి

● మున్సిపాలిటీ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని 27 వార్డుల్లో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులను కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి చేపట్టామని, ఇంకా చేపడుతూనే ఉన్నామన్నారు. రాబోయే కాలంలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని చెప్పారు.

కనుమరుగైన పార్కు స్థలాల సంగతి ఏమిటి?

బౌరంపేట సింహపురి కాలనీలో గతంలోని పురాతన లే-అవుట్ ప్రకారం పార్కులు ఉన్నట్లు చెబుతున్నా, రికార్డుల్లో మాత్రం పూర్తిస్థాయిలో కనిపించడం లేదు. ఇప్పటికీ కొందరు హెచ్‌ఎండీఏ అనుమతులతో పార్కు స్థలాల్లో నిర్మాణాలు చేపట్టినట్లు వినికిడి. కానీ అది ఎంతవరకు నిజం అనేది తెలియలేదన్నారు. ఏదేమైనా ప్రజావసరాలకు ఉపయోగపడే పార్కు స్థలాలను కాపాడతామని సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కుంచించుకుపోతున్న చెరువులు

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు

నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతంలోని సర్వే నంబరు 64లో 42.28 ఎకరాల బైన్ చెరువు, సర్వే నంబరు 16లో 3.5 ఎకరాల విస్తీర్ణంలో ఎల్లమ్మకుంట చెరువులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కొందరు భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ చెరువులకు వరద నీరు వచ్చే కట్టు కాలువలు, అలుగులు, నిర్మాణాలతో కనుమరుగైపోయాయి. ఈ విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప పట్టించుకునేనాధుడే కరువయ్యాడు. కొన్ని సంవత్సరాల క్రితమే అలుగులు నుంచి వెళ్లవలసిన నీరు వెళ్లడం లేదు. దీంతో చెరువులు నిండిన సందర్భాల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో నిర్మించిన ఇళ్లలోకి నీరు చేరడం, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు బిల్డర్లు ఇరిగేషన్, హెచ్‌ఎండీఏ అనుమతులతో అపార్టుమెంట్లు, భవన నిర్మాణాలు ప్రస్తుతం కొనసాగుతున్న తంతు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా దాడులతో ఇలాంటి నిర్మాణాలు చేపట్టిన బడా బాబులకు వెన్నులో ఒణుకు మొదలైంది.

బైన్ చెరువు పరిస్థితి ఇది

బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌కు ఆనుకొని ఉన్న 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బైన్ చెరువు రోడ్డు స్థలం పూర్తిగా కబ్జాదారుల వశమైంది. అక్కడ దాదాపు 1000 గజాల్లో హెచ్‌ఎండీఏ అనుమతులు తెచ్చుకుని భవన నిర్మాణదారులు అపార్టుమెంట్లు కట్టి షాపింగ్ కాంప్లెక్స్‌లకు అద్దెకు ఇచ్చారు. నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడక ముందు గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు అధికారులు ఈ నిర్మాణాలను కూల్చి వేశారు. అయినా కొద్ది రోజుల తరువాత అధికారులను, ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకొని యథావిధిగా పునఃనిర్మాణాలు చేపట్టారు. దీని పక్కనే కొందరు ఇసుక, చేపల వ్యాపారం, నర్సరీలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ చెరువు కట్ట కింద పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులు షెడ్లను నిర్మించి, తూము నుంచి అలుగు మీదుగా నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా నిర్మాణాలను చేపట్టారు. కట్టు కాలువలు కనుమరుగైపోయాయి. ఒకప్పుడు ఈ చెరువు తూము నుంచి వందల ఎకరాలకు నీరు విడుదలయ్యేది. ప్రస్తుతం ఆ ప్రాంతాలన్నీ కబ్జాదారులు ఆక్రమించి, అక్కడ పలు వ్యాపార సముదాయాలను చేసుకోవడం వంటి కారణాలతో చెరువు ఆనవాళ్లులేకుండా పోతుంది.



రాజీవ్‌గాంధీనగర్ ప్రధాన రహదారి పక్కన చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన భవనాలు

3 ఎకరాల్లో ఎల్లమ్మకుంట చెరువు



ఆక్రమణలతో కుంచించుకుపోయిన ఎల్లమ్మకుంట

బాచుపల్లిలోని సర్వే నంబరు 16లో 3 ఎకరాల 5 కుంటలు విస్తీర్ణంలో ఉండాల్సిన ఎల్లమ్మకుంట చెరువు చుట్టూ ఆక్రమణలు, అలుగులో కూడా నిర్మాణాలు కూడా వెలిశాయి. దీని వలన చెరువు కనిపించని పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు సంవత్సరాల క్రితం చెరువులోనే స్థానిక నాయకుల అండదండలతో నిర్మాణాలు చేపట్టారు.

ఈ విషయాన్ని ఆంధ్రజోతి అప్పట్లోనే వెలుగులోకి తీసుకురాగా స్పందించిన రెవెన్యూ అధికారులు ఆ నిర్మాణాలను నేలమట్టం చేశారు. చెరువుకు ఉండాల్సిన కట్ట మీద కూడా భవన నిర్మాణాలు వెలిశాయి. అధికారులు ఆ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారు. ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఎలా ఇచ్చారు? అనే విషయాలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారులు చర్యలు తీసుకుంటారా? లేదో చూడాలి.

జాతీయస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనపరచాలి



శ్రీశైలంగౌడ్‌ను కలిసిన జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

షాపూర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి యోగా పోటీలకు తెలంగాణ నుంచి ఎస్ఎస్‌డీ యోగాశాలలో శిక్షణ పొందిన చిన్నారులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసం వద్ద ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపికైన పూజిత, దివ్య, హేమలను పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని శ్రీశైలంగౌడ్ సూచించారు. కార్యక్రమంలో యోగా గురువు, కె. మల్లేష్, యోగా ఇన్‌స్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

5కే రన్‌ను ప్రారంభించిన భరత్‌సింహారెడ్డి



5కే రన్‌ను ప్రారంభిస్తున్న భరత్‌సింహారెడ్డి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ డెకత్‌లాన్ వద్ద మనోహర్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం 5కెరన్ ఫిజికల్ ఫిట్నెస్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చెల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రన్‌ను ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో అనంత్‌కుమార్, దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

జీడిమెట్లలో ప్రమాదకరంగా వాటర్ వర్క్స్ సంపు

జీడిమెట్ల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని దీపక్ నైట్రేట్ సమీపంలో గత వాటర్ వర్క్స్ కార్యాలయం సమీపంలో రోడ్డుపక్కన ఏర్పాటుచేసిన వాటర్ సంపు ప్రమాదకరంగా మారింది. పైన ఎలాంటి మూత లేకపోవడంతో రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదచారులు సంపులో ప్రమాదవశాత్తు సంపులో పడి ప్రాణాలు కోల్పోయే అవకాశమున్నదని ఆందోళన చెందుతున్నారు. వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి వెంటనే సంపుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



మూతలేని వాటర్ సంపు



● గార్మి ఉత్సవాలు

గాజులరామారం డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్, బేకరిగడ్డలో గార్మి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎండీ లాయక్, గఫర్, అబ్దుల్ జాకర్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

- గాజులరామారం (ఆంధ్రజ్యోతి)

మట్టిని నింపుతున్నా అధికారులకు పట్టదా?



డబుల్ బెడ్‌రూమ్ పక్కన వేసిన వేస్టు మెటీరియల్

నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ పక్కన హైదరాబాద్‌లోని వెలువడిన వేస్టు మెటీరియల్ గుర్తు తెలియని వ్యక్తులు డంపింగ్ చేస్తున్నారు. ఇదంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల సహకారంతోనే జరుగుతుందని, టిప్పర్లతో మెటీరియల్ తెచ్చి ఇక్కడ వేసినందుకు రేటు కట్టి, వారికి అందజేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని బాచుపల్లి వాసులు ఆరోపిస్తున్నారు.

పాఠశాల దగ్గర స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి



పాఠశాల ముందు విశాలంగా ఉన్న రోడ్డు

షాపూర్‌నగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): అతివేగంగా వెళ్లే వాహనాలతో చిన్నారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని పాఠశాల హెచ్‌ఎం కోరారు. నెహ్రూనగర్ నుంచి హెచ్ఏఎల్ కాలనీకి వెళ్లే 40 ఫీట్ల రోడ్డులో ఉన్న నెహ్రూనగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ముందు రోడ్డు విశాలంగా ఉండటంతో వాహనదారులు అతివేగంగా వెళుతున్నారు. దీంతో ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రమాదాలు జరగక ముందే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సాయినాగేంద్ర ఆలయంలో

దన్వంతరీస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్, సాయినగర్ సాయినాగేంద్ర ఆలయంలో ఆదివారం శ్రీధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు మొదలయ్యాయి. ఆలయ వ్యవస్థాపకుడు అంబటిప్రసాదరావు, ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునీల్‌కుమార్‌గుప్తా, జనరల్ సెక్రెటరీ వి. వెంకటేశ్వర్లు, కోశాధికారి కే. యుగంధర్ పూజలను ప్రారంభించారు. సోమవారం ఉదయం 8 గంటలకు అభిషేకం, ధన్వంతరి హోమం గోపూజ అనంతరం ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ సునీల్‌కుమార్ గుప్తా తెలిపారు

ఓబీసీలకు అన్నిరంగాల్లో అన్యాయం

● మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఓబీసీలకు అన్నిరంగాల్లో అన్యాయం జరుగుతుందని, జాతీయస్థాయిలో ఉద్యమం చేపట్టి కేంద్రం కళ్లు తెరిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆలిండియా బీఎస్ఎన్ఎల్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జాతీయ ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ భద్రత కల్పించాలని, క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలలోని ఓబీసీ ఉద్యోగుల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ సర్కిల్ ప్రెసిడెంట్ కె.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.శివకుమార్, నాయకులు ధర్మరాజ్, విజయ్‌కుమార్, శివకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణలు పాల్గొన్నారు.

మూడేళ్ల పాపను కిడ్నాప్ చేసిన యువకుడు

● అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు

మదీన, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల పసిపాపను కిడ్నాప్ చేసిన యువకుడిని బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు. అల్ జుబేల్ కాలనీకి చెందిన సాజిదాబేగం కుమార్తె ఫాతిమా(3) ఆదివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన సొహైల్(25) తీసుకొని వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత పాప కనిపించకపోవడంతో తల్లి, కుటుంబసభ్యులు పరిసరాల్లో వెతికారు. వెతుకుతున్న క్రమంలో కొద్దిదూరంలో సొహైల్ ఆ పాపను తీసుకుని నడుచుకుంటూ వెళ్తుండగా చూసి అతడి చేతి నుంచి పాపను తీసుకున్నారు. సమాచారమందుకన్న బండ్లగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా యువకుడు మాత్రం పాపను వాళ్ల కుటుంబ సభ్యులకు అప్పగించడానికి తీసుకెళ్తున్నానని, కిడ్నాప్ కాదని చెబుతున్నాడు. పాప కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించిన అనంతరం ఆ యువకుడు కావాలనే పాపను కిడ్నాప్ చేశాడా? లేక కుటుంబసభ్యులకు అప్పగించడానికి తీసుకెళ్తున్నాడా? అనేది నిర్ధారణవుతుందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



● హెల్త్ క్యాంప్

సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో లేబర్ ఆఫీసు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొని, ప్రతీ కార్మికుడు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలని, కనీసం ఆరు నెలలకు ఒకసారైనా హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

- షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)

సీఎం మోసాలను ప్రజలు గమనిస్తున్నారు

● ఈటల రాజేందర్



జీడిమెట్ల, అక్టోబరు27(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ మోసం చేస్తున్నారనే విషయాన్ని గ్రహించడానికి ప్రజలకు ఆరు సంవత్సరాలు పడితే, రేవంత్‌రెడ్డి చేసే మోసం ఆరు నెలల్లోనే బహిర్గతం అయిందని ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవ చేశారు. సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్‌లో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు ఎం.ఎస్.వాసు ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరారు. చిన్నస్వామి, ఆయన సతీమణి సెల్వరాణి, ప్రసన్నకుమార్, సురేష్‌కుమార్ వారి మిత్రబృందం ఆదివారం బీజేపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చెల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి, మూగ జయశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, జల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, శ్రీరాములు, హనుమాన్ కచావా, సౌరబ్‌సింగ్, లక్ష్మీలు పాల్గొన్నారు.

తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నిక



నియామక పత్రాన్ని అందుకుంటున్న కాసాని వీరేశం ముదిరాజ్

నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేశం ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్, ఇండియన్ ఒలింపిక్ సంఘ ఏకేఎఫ్ఐ సభ్యులు వ్యవహరించి, హైదరాబాద్‌లోని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా రవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాసాని వీరేశం ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడ కబడ్డీకి తనవంతు సేవలు చేస్తానని, తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

భూములు వెనక్కి తీసుకుంటామంటే ఊరుకోం : ఈటల

దుండిగల్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లో పేదల భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తుందని, దీనిని కచ్చితంగా అడ్డుకుంటామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పార్లమెంట్ నియోజవర్గం ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. దుండిగల్‌లో సర్వే నంబరు 453, 454ల్లో ఉన్న 515 ఎకరాల అసైన్డ్ భూమిని ప్రభుత్వం టీఎస్ఐఐసీకి అప్పగించడానికి, ఇప్పటికే రెవెన్యూ అధికారులు సర్వే పూర్తి చేశారు. ఈ తతంగం గత మూడు రోజులుగా కొనసాగుతూనే ఉంది. ఇదే విషయమై శనివారం దుండిగల్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేస్తూ, ఆందోళన చేపట్టారు.

ఈ విషయం తెలుసుకున్న ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ నాయకులు మల్లారెడ్డితో కలిసి ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితమే రైతులు వ్యవసాయం చేసుకొని జీవించడానికి, పేదలకు అసైన్డ్ చేసి, పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అసైన్డ్ చేసిన భూములను ఎప్పుడుపడితే అప్పుడు వెనక్కి తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఒక వేళ ప్రజావసరాల నిమిత్తమైతే రైతులకు నష్ట పరిహారం చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. అలా కాదని ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తే కోర్టు ద్వారా పోరాడుతామన్నారు. 40 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాలు ఇచ్చిందని, దానిపై ఆధారపడి జీవిస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఆ భూములను లాక్కోవడం అన్యాయమే అన్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని, పేదల తరుపున పోరాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని హెచ్చరిస్తూ, రైతులకు బరోసా కల్పించారు. ఈ భూముల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించి, పుట్టగతులు లేకుండా పోయిందన్నారు. సానుకూలమైన వాతావరణంలో రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రాజేందర్ కోరారు.



ఆందోళన చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్, పక్కనే తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్

ఆదేశాలను పాటిస్తున్నాం

రైతులు ఆందోళనపై తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలను తప్పకుండా అమలు చేయాల్సి ఉంటుందని, ప్రజావసరాల కోసం అసైన్డ్ భూమిని వెనక్కి తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు.

ఎక్కడి చెత్త అక్కడే...

● పారిశ్రామికవాడలో అధ్వాన పరిస్థితులు
● పట్టించుకోని కాంట్రాక్టర్
● పనులు చేయకపోయినా బిల్లుల చెల్లింపు



విజయ శ్రీ కెమికల్స్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

జీడిమెట్ల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ చెత్తకుప్పగా మారుతోంది. కాంట్రాక్టర్‌లు, టీఎస్ఐఐసీ అధికారులు, సిబ్బంది ఆడుతున్న వింత నాటకాలతో ఎక్కడ చెత్త అక్కడే అన్నవిధంగా తయారైంది. ప్రతిరోజు జీడిమెట్ల పారిశ్రామికవాడ, వెంకటేశ్వరకోపరేటివ్ సొసైటీ, గాంధీనగర్ పారిశ్రామికవాడల్లో పారిశుధ్య నిర్వాహణకు ప్రతినెలా లక్షల రూపాయాల్లో బిల్లులు చెల్లిస్తున్నారు. గత పదిహేను సంవత్సరాలుగా టీఎస్ఐఐసీ అధికారుల అండదండలతో ఐలాలో పాతుకుపోయిన ఓ కాంట్రాక్టర్ ఇక్కడ శాసిస్తున్నాడు. పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా నిర్వహించకపోయినా అధికారులు లక్షల రూపాయాలు బిల్లులు చెల్లిస్తూ, తమకు రావల్సిన నెలవారి సుంకాలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం ఆయా ప్రాంతాల్లో అధికారులు కేటాయించినవిధంగా పారిశుధ్య కార్మికులను ఏర్పాటుచేసి చెత్త తొలగించి, నాలాలను శుభ్రం చేయాల్సి ఉంటుంది. అంతేకాక పెరిగిపోయిన పిచ్చిమొక్కలను కూడా తొలగించాల్సి ఉంటుంది. తక్కువ సిబ్బందిని ఏర్పాటు చేస్తూ తూతూ మంత్రంగా పనులు కానిస్తూ, అధికారుల అండదండలతో ఈ కాంట్రాక్టర్ తన హవా కొనసాగిస్తున్నాడు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆదర్శబ్యాంక్ పక్కన ఉన్న నాలాలో సంవత్సరాల తరబడి చెత్త పేరుకుపోయినా తొలగించకపోవడంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా జైరాజ్‌స్పాత్ సమీపంలోను, జీడిమెట్ల డిపో, ఫైర్‌స్టేషన్ రోడ్డులో చెత్తపేరుకుపోయినా పట్టించుకోవడంలేదు. అయోధ్యనగర్ సమీపంలోని వసంత కెమికల్స్, శోధనల్యాబ్స్, వెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీలోని వసుధా ఆర్గానిక్స్, జేఈటీఎల్ రోడ్డు, వసుధ ఫార్మా, వెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీలోని సబ్‌స్టేషన్ సమీపంలో చెత్తను తొలగించకుండా నిప్పుపెట్టి కాలుస్తున్నారు. దీంతో పొగలు వ్యాపించి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇదే కాంట్రాక్టర్ నెలరోజుల క్రితం నామమాత్రంగా నాలా పూడికతీత పనులు చేయించినా, తిరిగి నాలాలు పూర్తిగా పూడికతో నిండిపోయాయి. గతంలో తొలగించిన మట్టిని కూడా తరలించకుండా అక్కడే పారబోసినా చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో పనిచేసిన జోనల్ మేనేజర్ అండ తనకు ఉందని చెప్పుకుని తిరిగే ఈ కాంట్రాక్టర్‌కు కొత్తగా వచ్చిన జోనల్ మేనేజర్ చెక్ పెట్టాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. ఈ కాంట్రాక్టర్‌కు ఐలాలో పనిచేస్తున్న ఇద్దరు కమిషనర్‌లు పూర్తి మద్దతు ఇస్తున్నట్టు తెలుస్తుంది. అంతేకాక జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంలో కూడా నాణ్యత లేకుండా పనులు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జీడిమెట్ల పారిశ్రామికవాడ అభివృద్ధికి ఎన్నుకున్న కమిటీలూ తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని పలువురు పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. జోనల్ మేనేజర్ స్థాయి అధికారి పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఒక్కసారి పర్యటించాల్సిన అవసరం ఉందని, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు.



వసుధా ఆర్గానిక్స్ సమీపంలో రోడ్డుపై చెత్తను కాలుస్తున్న దృశ్యం



ఆదర్శబ్యాంకు పక్కన నాలాలో పేరుకు పోయిన చెత్తా చెదారాలు